# మారుమూల గిరిజనులకు న్యాయ సేవలు చేరువ చేయడమే లక్ష్యం






- ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మెగా ట్రైబల్ లీగల్ లిటరసీ క్యాంప్
- గ్రామాలకే న్యాయ ప్రతినిధులు.. ఉచిత న్యాయ సహాయం అందిస్తాం
- డీఎల్ఎస్ఏ కార్యదర్శి వై. శ్రీలక్ష్మి

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 9:** మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఉచిత న్యాయ సహాయాన్ని చేరువ చేయడమే లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) పనిచేస్తోందని డీఎల్ఎస్ఏ కార్యదర్శి వై. శ్రీలక్ష్మి అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 39–ఏ ప్రకారం ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం, ఉచిత న్యాయ సహాయం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీఎల్ఎస్ఏ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో మెగా ట్రైబల్ లీగల్ లిటరసీ క్యాంప్ అండ్ న్యూ మాడ్యూల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

### గ్రామాలకే న్యాయ ప్రతినిధులు

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎల్ఎస్ఏ కార్యదర్శి వై. శ్రీలక్ష్మి మాట్లాడుతూ భాషా సమస్యలు, భౌగోళిక దూరం, న్యాయపరమైన అవగాహన లేకపోవడం వంటి కారణాలతో మారుమూల గిరిజన ప్రాంతాలకు న్యాయ సేవలు పూర్తిస్థాయిలో చేరడం లేదన్నారు. ఈ లోటును అధిగమించేందుకు 'సంవాద్' పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.గిరిజనులు న్యాయస్థానాలకు రావడం కష్టంగా ఉన్న పరిస్థితుల్లో వారి గ్రామాలకే న్యాయ ప్రతినిధులను పంపించి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలను సూచించడం ఈ పథకం ప్రత్యేకతగా పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాలకు చెందిన యువతను పారా లీగల్ వాలంటీర్లుగా ఎంపిక చేయడం ద్వారా స్థానిక భాష, సంస్కృతి, జీవన విధానంపై అవగాహన ఉన్నవారి ద్వారా ప్రజలకు సులభంగా న్యాయ సహాయం అందించగలుగుతున్నామని చెప్పారు. డిజిటల్ సదుపాయాల ద్వారా న్యాయవాదులు, న్యాయ ప్రతినిధులతో నేరుగా మాట్లాడే అవకాశాలను కూడా కల్పిస్తున్నట్లు వివరించారు.గిరిజనులు తమ సమస్యలను దాచుకోకుండా పారా లీగల్ వాలంటీర్లు, న్యాయస్థానాలు లేదా డీఎల్ఎస్ఏ దృష్టికి తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. కోర్టు కేసులు, న్యాయవాదుల నియామకం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు, ఇతర ధ్రువపత్రాల సాధనలో కూడా డీఎల్ఎస్ఏ ఉచిత సహాయం అందిస్తుందని తెలిపారు.

### హక్కులతో పాటు బాధ్యతలపై అవగాహన అవసరం

ఆర్డీవో కె. స్వాతి మాట్లాడుతూ పోలవరం జిల్లాలో మెగా ట్రైబల్ లీగల్ లిటరసీ క్యాంప్ నిర్వహించడం ఎంతో సముచితమన్నారు. జిల్లాలో 90 శాతానికి పైగా గిరిజనులు నివసిస్తున్నందున రెవెన్యూ, పోలీసు, అటవీ, స్త్రీ శిశు సంక్షేమ తదితర శాఖల సేవలను సక్రమంగా పొందేందుకు వారికి చట్టపరమైన అవగాహన అవసరమని చెప్పారు.రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన హక్కులు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలను పొందేందుకు డీఎల్ఎస్ఏ ద్వారా న్యాయ సలహాలు, సూచనలు అందుతున్నాయని తెలిపారు. ప్రజల్లో హక్కులతో పాటు బాధ్యతలపై కూడా చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.

### అట్రాసిటీ చట్టంపై అవగాహన

ఓఎస్డీ జావళి మాట్లాడుతూ గ్రామీణ, గిరిజన ప్రాంతాల ప్రజలకు రాజ్యాంగపరమైన న్యాయ అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలోని నిబంధనలను వివరించి, కుల వివక్ష, అవమానం, దాడులు, ఇతర అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. గిరిజనులు తమ హక్కుల పరిరక్షణకు చట్టాలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. రంపచోడవరం ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ మురళి గంగాధరరావు మాట్లాడుతూ మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా గిరిజన ప్రాంతాల్లో ప్రజల సమస్యలను పారా లీగల్ వాలంటీర్ల సహకారంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. న్యాయపరమైన సమస్యలు ఉన్నవారు నేరుగా కోర్టును లేదా పారా లీగల్ వాలంటీర్లను సంప్రదించి తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచించారు.

### పలు శాఖల సేవా స్టాల్స్

ఈ సందర్భంగా న్యాయ, ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య, రెవెన్యూ, పోలీసు, అటవీ, స్వయం సహాయక సంఘాలు తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన, సేవా స్టాల్స్‌ను అధికారులు ప్రారంభించి సందర్శించారు. ఆయా శాఖల అధికారులు గిరిజనులకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలు, న్యాయ సేవలు, ఆరోగ్య సేవలు, మహిళా సాధికారత కార్యక్రమాలు, అటవీ హక్కులు, వివిధ ధ్రువపత్రాల సాధనకు సంబంధించిన వివరాలను అందించారు. స్టాల్స్ వద్ద ప్రజల సందేహాలను నివృత్తి చేసి, దరఖాస్తు విధానాలు, ప్రభుత్వ సేవలను పొందే ప్రక్రియపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, డీఎస్పీ అష్రఫ్ అలీ, సబ్ డీఎఫ్ఓ సుబ్బారెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ దాసరి రత్నాకరరావు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. ఉమా, ఐటీడీఏ ఏపీఓ వెంకట రమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దేవదానం, పీహెచ్ఓ నరేంద్రకుమార్, ఏవో ఎర్రం శెట్టి రాజు, డాక్టర్ శ్వేత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల సత్యనారాయణ, న్యాయవాదులు ప్రకాష్, వై. శ్రీనివాసరావు, భగవాన్, వి. సోమయ్య, శ్రీధర్, వెంకటేశ్వరరావు, ఎన్. రమేష్, ఈ. గౌరీశంకర్, జిలాని, దత్తు, సత్యప్రసాద్, సత్యనారాయణ, శివరంజని, ఫణీంద్ర, తహసీల్దార్ సీహెచ్. బాలాజీ, ఏటీడబ్ల్యూఓ జి. శంబుడు, ఏవో పి. జయంతి, పారా లీగల్ వాలంటీర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, గిరిజన ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# కూటమి ప్రభుత్వ సంస్కరణలతో రాష్ట్రాభివృద్ధికి బాట

## 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 9:** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలు, సంక్షేమ పథకాలు రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతున్నాయని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు.గంగవరం మండలం జగ్గంపాలెంలో మండల టీడీపీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం 'రెండేళ్ల నమ్మకం--సంక్షేమం--అభివృద్ధి' పేరుతో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శిరీషాదేవికి కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు.అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు, స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం, అన్నా క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, రైతులకు అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్, ఎరువుల సరఫరా తదితర పథకాల గురించి వివరించారు.పేదలకు ఇప్పటికే ఐదు లక్షల గృహాలు అందించామని, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం, మత్స్యకారులకు 'మత్స్యకార సేవ' కింద ప్రయోజనాలు, గీత కార్మికులకు రాయితీలు, చేనేత, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు పాము అర్జున్, ప్రధాన కార్యదర్శి కనిగిరి సుభాష్, క్లస్టర్ ఇన్‌చార్జి దుమ్ముల భానుప్రసాద్, రాష్ట్ర రైతు విభాగం నాయకుడు కనిగిరి రాంబాబు, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, మాజీ సర్పంచ్ కోసు బుల్లియమ్మ, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ముచ్చకర్ల శివ, బేకం సురేష్, కే. పోసమ్మ, కారం సురేష్‌బాబు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అవకాశాలను గిరిజన యువత సద్వి నియోగం చేసుకోవాలి






- ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ జిల్లావేడుకలు
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 9:** గిరిజన యువత తమ సంస్కృతి, సాంప్రదా యాలను కాపాడుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు.స్థానిక ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం లోని సెమినార్ హాల్లో ఆదివారం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్, బిర్సా ముండా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, గిరిజన జీవనశైలి సమాజానికి ఆదర్శం అన్నారు. మానవ సమూహాలన్నీ అడవుల నుంచే ఆవిర్భవించాయని, నాగరికత, జీవనశైలిలో వచ్చిన మార్పుల వల్ల వర్గీకరణ ఏర్పడిందన్నారు. మనము అనే సమిష్టి భావన గిరిజన జీవనశైలిలో కనిపిస్తుందని, ఈ గుణాన్ని నాగరిక సమాజం నేర్చుకోవాలన్నారు. గిరిజన విద్యార్థుల కోసం రెండు హాస్టల్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేసిందని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ , గిరిజన సంస్కృతి, జీవన మూలాలను పరిరక్షిస్తూ విద్య, వైద్యం వంటి ఆధునిక సదుపాయాలను అందించడమే నిజమైన అభివృద్ధి అన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ చట్టాల అమలుకు యువత కృషి చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లా రెవెన్యూ అధికారి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో సాధించాల్సిన లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. శివరాముడు మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల్లో బాలికలు అధిక సంఖ్యలో పాల్గొనడం ఆనందదాయ కమన్నారు. జిల్లా ఉపాధి అధికారి శిరీష మాట్లాడు తూ ప్రభుత్వం ఉపాధి కల్పన శాఖ ద్వారా వివిధ శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని, గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గిరిజన చరిత్ర నాయకులు ప్రొఫెసర్ మల్లి భాస్కరరావు, గరికపాటి సురేష్, తాడేపల్లి విజయ్ గిరిజన చరిత్ర, హక్కుల సాధన, నాయకుల పోరాటాలు, సామాజిక చైతన్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం గిరిజన నాయకులను దుశ్శాలు వాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. గిరిజన వసతి గృహాల విద్యార్థులు దింసా నృత్యంతో స్వాగతం పలికారు. అడవుల పరిరక్షణ పై చిన్నారుల నృత్యాలు, గిరిజన నృత్యం, "పారే గోదారి గలగల -- నవ్వే నా దారి" నృత్య ప్రదర్శన, దింసా నృత్యాలు సభికులను మంత్రము గ్ధులను చేశాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కుసుమజ్యోతి, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వసంత లక్ష్మీ , ఎస్టీ సంఘాల నాయకులు ఎస్. గన్నయ్య, కె. నారాయ ణరావు, ఎస్.ఎస్. చంద్రరావు, ఎం. వీరభద్రరావు, ముళ్ల మాధవ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగులు, గిరిజన యువత, ప్రజలు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# మెడికో ప్రియాంక ఘటనలో హత్యాయత్నం కేసు నమోదు

**సమగ్ర విచారణ కోసం నిందితులను పోలీస్ కస్టడీకి కోర్టులో పిటిషన్**

**మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ వెల్లడి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 9:** నగరంలో హృదయ విదారకం గా ఈనెల 3 తేదీ రాత్రి 9:40 గంటల సమయంలో ఎ.వి. అప్పారావు రోడ్డులోని ప్రసాదిత్య మాల్ వద్ద జరిగిన ఘటనలో నిందితులపై హత్యా యత్నం కేసు నమోదు చేశామని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆదివారం అయిన మీడియా సమావేశంలో ఘటనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. మొదట ఈ ఘటనలో జిఎస్ఎల్ మెడికల్ కాలేజీలో రేడియాలజీ మొదటి సంవత్సరం చదువుతున్న వి. వెంకట దుర్గా సాయి ఉమేష్ (28) ఫిర్యాదు మేరకు మొదట తీవ్ర గాయాల ప్రమాద కేసుగా తేదీ 4న ఉదయం 1:30 కు ఎఫ్.ఐ.ఆర్ నెం. 134/ 2026, సెక్షన్ 125(బి) బి ఎన్ ఎస్ (పాత ఐ పి సి 338) కింద కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్పీ డి నరసింహ కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, తాము సేకరించిన సిసిటీవీ దృశ్యాలు, సాక్షుల వాంగ్మూలాలు, వైద్య ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఈ కేసును 4.న తేదీన నమోదు చేశామన్నారు. ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్లో సెక్షన్ 110 ఆర్ డబ్ల్యూ 3(5) బి ఎన్ ఎస్ (పాత ఐ పి సి 308 – హత్యాయత్నానికి సమానమైన నేరం) కింద మార్చామన్నారు. విజయ వాడ కు చెందిన వేనుతు రుమల్లి వెంకట దుర్గా సాయి ఉమేష్, ఫిర్యాదు ఫిర్యాదు చేశారన్నారు. అతన జి.ఎస్.ఎల్. మెడికల్ కాలేజ్ మెన్స్ హాస్టల్ లో ఉంటున్నాడని, అతని స్నేహితురాలు కర్నూలుకు చెందిన డాక్టర్ కనికే ప్రియాంక, (29 ) (డెర్మటాలజీ పి జి విద్యార్థిని) ఇద్దరూ తమ ద్విచక్ర వాహనం (ఏపీ 16 ఎఫ్ ఈ 6503) పై ప్రసాదిత్య మాల్ నందు మొదటి ఆట సినిమా చూసి బయటకు వెళుతున్నారన్నారు. అదే సమయంలో రెండవ ఆటసినిమా చూసేందుకు మద్యం సేవించి మాల్ వద్దకు వచ్చిన నిందితులు, సెక్యూరిటీ సిబ్బంది తమను లోపలికి అనుమతించక పోవడంతో గొడవపడ్డా రన్నారు. అనంతరం నిందితులు తమ టాటా నెక్సాన్ కారు (ఏపీ 40 జె ఎఫ్ 6299) లో వేగంగా బయటకు వెళ్లేందుకు ప్రయత్నించగా, సెక్యూరిటీ సిబ్బంది గేటు మూసివేసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో నిందితులు కారును అత్యంత వేగంగా నడుపుతూ, ముందు వెళ్తున్న బాధితుల ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి హారన్ వేయకుండా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ కిందపడిపోగా, డాక్టర్ ప్రియాంక తల, ముక్కు, చెవులు ముఖానికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఫిర్యాదు దారునికి తీవ్ర గాయాల య్యాయి. బాధితులను వెంటనే జిఎస్ఎల్ స్వతంత్ర ఆసుపత్రికి, ఆపై డాక్టర్ ప్రియాంకను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సమాచారం ప్రకారం డాక్టర్ ప్రియాంక 'బ్రెయిన్ డెడ్ అయినట్లుగా తెలిపారు.

ఈ కేసులో శ్రీనగర్, మోరంపూడి కు చెందిన సురవరపు దాస్వంత్ (24) , లాలాచెరువు కు చెందిన దేశభక్తుల ఆంద్రూ జోసెఫ్ ఎడ్వర్డ్ (23) ల పై కేసులు హత్య కేసు నమోదు చేశామన్నారు. నిందితులి ద్దరికీ ఎలాంటి పూర్వ నేర చరిత్ర లేదన్నారు.

ప్రమాదం అనంతరం నిందితులు పరారైనప్పటికీ, సీసీటీవీ ఫుటేజ్ , సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారన్నారు. నిందితులు ఇద్దరినీ 6న అరెస్ట్ చేసి, 07 న రెండవ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు లో ప్రవేశపెట్టగా, కోర్టు వారికి ఈనెల 21. వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించిందన్నారు. ఈ కేసులో మరింత సమాచారం సేకరించేందుకు సమగ్ర విచారణ నిమిత్తం నిందితులను పోలీస్ కస్టడీకి కోరుతూ త్వరలోనే కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నామని తెలియజేసారు.



ఈ సంఘటనలో తీవ్ర గాయాలపాలైన డాక్టర్ ప్రియాంక అదివారం మధ్యాహ్నం 3:22 గంటలకు కు మృతి చెందినట్లు హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రి వర్గాలు ప్రకాశ్‌నగర్ పోలీసులకు సమాచారం అందించారన్నారు. సదరు సమాచారంపై ప్రకాష్ నగర్ పోలీసు వారు 106 (2) ఆర్ డబ్ల్యూ 3(5) బి ఎన్ ఎస్ సెక్షన్ల కింద కేసు మార్పు చేశామన్నారు. మృతి చెందిన సంఘటనపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ న్యాయ నిపుణులను సంప్రదించి త్వరగా చార్జిషీటు దాఖలు చేసి, సకాలంలో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేస్తామని పోలీసులు తెలిపారు.

# గిరిజనులకు రామకృష్ణ మిషన్ వైద్య భరోసా





- సిరిగిందలపాడులో ప్రత్యేక వైద్య శిబిరం.. 350 మందికి వైద్య సేవలు
- 70 మందికి కంటి పరీక్షలు.. 11 మందికి శస్త్రచికిత్సల కోసం నేత్రాలయానికి తరలింపు

**గంగవరం రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 9:** గ్రామీణ, గిరిజన ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ తెలిపారు ఆదివారం సిరిగిందలపాడు గ్రామంలోని రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల వద్ద జరిగిన ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ శిబిరంలో వైద్య నిపుణులు డాక్టర్ దాసరి ఉమామహేష్, డాక్టర్ మహమూద్ ఫాతిమా, డాక్టర్ పావని ప్రియ, డాక్టర్ వెలమ స్నేహా మాధురి వైద్య సేవలు అందించారు. సుమారు 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు, వైద్య సూచనలు అందించారు.వైద్య శిబిరంలో భాగంగా 83 మందికి రక్త పరీక్షలు, ఇద్దరికి ఈసీజీ, 14 మందికి థైరాయిడ్ పరీక్షలు, 17 మందికి ఫిజియోథెరపీ సేవలు అందించారు. అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సలహాలు అందించడంతో ప్రజలకు శిబిరం ఎంతగానో ఉపయోగపడింది.

**కంటి సమస్యలకు ప్రత్యేక చికిత్స**

వేమగిరిలోని పరమహంస యోగానంద నేత్రాలయం ఆధ్వర్యంలో కంటి వైద్య సేవలను కూడా అందించారు. సుమారు 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 26 మందికి కళ్లజోళ్లు అందించారు. కంటి శస్త్రచికిత్స అవసరమైన 11 మందిని తదుపరి చికిత్స కోసం వేమగిరిలోని పరమహంస యోగానంద నేత్రాలయానికి తరలించారు.వైద్య శిబిరానికి వచ్చిన రోగులు, వారి సహాయకులకు రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా రామకృష్ణ మిషన్ తరఫున ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పరమహంస యోగానంద నేత్రాలయం ప్రోగ్రామ్ మేనేజర్ పి. సీతామహాలక్ష్మి, రామకృష్ణ మిషన్ మెడికల్ క్యాంప్ కోఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, సిబ్బంది, వాలంటీర్లు గిరిరాజ్ కృష్ణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీ ఆత్మగౌరవం ఉట్టిపడేలా వేడుకలు





**ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ఏర్పాట్లపై ఆర్డీవో స్వాతి సమీక్ష**

**ప్రభుత్వ పథకాల స్టాల్స్, ప్రత్యేక ఫుడ్‌కోర్ట్‌తో సందడి.. వైద్య శిబిరం, పటిష్ట ఏర్పాట్లు**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 9:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివాసీ ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యత ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించాలని రంపచోడవరం ఆర్డీవో కె. స్వాతి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశాల మేరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఆదివారం రంపచోడవరం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కె. స్వాతి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. వేడుకలకు హాజరయ్యే వీవీఐపీలు, అధికారులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సీటింగ్, తాగునీరు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం తదితర ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు.ప్రోటోకాల్ ప్రకారం ఆదివాసీ నాయకులకు తగిన సీటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు మెమొంటోలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని ఆర్డీవో సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలకు మెమొంటోలు, స్కిట్ పోటీల విజేతలకు నగదు బహుమతులు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ప్రత్యేక వైద్య శిబిరం**


వేడుకల ప్రాంగణంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అత్యవసర మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆర్డీవో సూచించారు. భోజన ప్రాంతాలతో పాటు మొత్తం ప్రాంగణంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, తగిన సంఖ్యలో డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**ఆదివాసీ ఆహార సంప్రదాయాలకు ప్రాధాన్యం**

వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాల స్టాల్స్ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా ఏర్పాట్లు చేయాలని ఆర్డీవో తెలిపారు. అదేవిధంగా ప్రత్యేక ఫుడ్‌కోర్ట్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి చెందిన ఆదివాసీ సంప్రదాయ ఆహారాలను ప్రజలకు పరిచయం చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను స్ఫూర్తిదాయకంగా, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆర్డీవో కె. స్వాతి పిలుపునిచ్చారు.

## ఉద్యోగ విరమణతో సేవలకు ముగింపు కాదు





- ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి కోసు కన్నయ్యదొరకు ఎమ్మెల్యే శిరీషాదేవి ఘన సన్మానం
- టీడీపీలో చేరిన కన్నయ్యదొరకు పార్టీ కండువా కప్పి ఆహ్వానం

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 9:** ఉద్యోగ విరమణ కేవలం ఉద్యోగ జీవితానికి మాత్రమేనని, విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవలోనూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు.గంగవరం మండలం జగ్గంపాలెంలో ఆర్టీసీ సూపరింటెండెంట్‌గా సేవలందించి పదవీ విరమణ పొందిన కోసు కన్నయ్యదొర సన్మాన కార్యక్రమం ఆదివారం కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శిరీషాదేవి ఆయనను శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ బాధ్యతలతో పాటు సమాజానికి కూడా సేవలందించే అవకాశం ఉంటుందని అన్నారు. కన్నయ్యదొర విశ్రాంత జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం సహచర ఉద్యోగులు, గ్రామస్తులు ఆయన విధి నిర్వహణలో చూపిన అంకితభావాన్ని కొనియాడారు.

**టీడీపీలో చేరిన కన్నయ్యదొర**

ఇదిలా ఉండగా, 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా ఇటీవల ఆర్టీసీలో పదవీ విరమణ పొందిన కోసు కన్నయ్యదొర టీడీపీలో చేరారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరిన ఆయనకు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో అంకితభావంతో పనిచేసే ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు ఉంటుందని అన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో సఖ్యతగా ఉంటూ ప్రజలకు సేవ చేయాలని కన్నయ్యదొరకు సూచించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు పాము అర్జున్, ప్రధాన కార్యదర్శి కనిగిరి సుభాష్, క్లస్టర్ ఇన్‌చార్జి దుమ్ముల భానుప్రసాద్, రాష్ట్ర రైతు విభాగం నాయకుడు కనిగిరి రాంబాబు, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ముచ్చకర్ల శివ, బేకం సురేష్, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, కే. పోసమ్మ, కారం సురేష్‌బాబు, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ముంపు ప్రాంతాల్లో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పర్యటన





**చింతూరు, పెన్ పవర్ ఆగస్టు 9:** గోదావరి వరదలతో ముంపునకు గురైన పోలవరం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుల బృందం ఆదివారం పర్యటించింది. పేరంటపల్లి సహా పరిసర గూడేల్లో పర్యటించిన కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు, డా. ధోని శ్రీనివాసమూర్తి, చల్ల మధుసూదనరావు స్థానిక పిల్లలు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలకు విద్య, వైద్యం, పౌష్టికాహారం అందుతున్న తీరుపై కమిషన్ సభ్యులు ఆరా తీశారు. పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయిస్తున్నారా అంగన్‌వాడీ కేంద్రం ద్వారా పాలు, గుడ్లు, బాలామృతం, చిక్కీ వంటి పౌష్టికాహారం అందుతున్నాయా అనే విషయాలను తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఆశా కార్యకర్తతో మాట్లాడి గ్రామంలోని చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై వివరాలు సేకరించారు. తల్లికి వందనం పథకం ద్వారా ఆర్థిక సాయం అందిందా అని కమిషన్ సభ్యులు ప్రశ్నించగా, తమకు డబ్బులు అందాయని తల్లులు తెలిపారు. పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ బడి మానిపించకుండా క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కమిషన్ సభ్యులు తల్లిదండ్రులకు సూచించారు. బాలలను చదువు మాన్పించి పనిలో పెట్టడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలకు పాల్పడినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని గ్రామ పెద్దలను హెచ్చరించారు. విద్య ద్వారానే ఆదివాసీ కుటుంబాల అభ్యున్నతి సాధ్యమవుతుందని, పిల్లలు ఉన్నత విద్యను పూర్తి చేసి మంచి స్థాయికి ఎదిగితే భవిష్యత్తులో కుటుంబాలకు అండగా నిలుస్తారని కమిషన్ సభ్యులు ఆదివాసీ కుటుంబాలకు సూచించారు. ముంపు ప్రాంతాల్లో బాలల విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

## చదువుకున్న పిల్లలందరికీ తల్లికి వందనం ఇచ్చిన ఘనత మా కూటమిదే

ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 09:–** చదువుతున్నప్పటికీ అందరికీ తల్లికి వందనం ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తోందన్నారు.తంటికొండ గ్రామంలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే ప్రజలను సమస్యలను అడిగి తెలుసు కున్నారు. రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని

సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఇతర సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేస్తున్నామని

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.రెండోసారి కూటమి ప్రభుత్వం ఏర్పడి ప్రజల సంక్షేమే లక్ష్యంగా సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము,గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మన్న దొర,మండల పార్టీ అధ్యక్షులు పిల్ల చంటిబాబు,క్లస్టర్ ఇంచార్జ్ పురంశెట్టి శివాజీ,నియోజవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు బత్తుల సత్తిబాబు, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గళ్ళ రాము, మండిగ గంగాధర్, తంటికొండ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగం వెంకటపతి,గుండా శివ, ఆచంట రాజు, కొత్తపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దిండి రాజు జగ్గంపేట నియోజకవర్గం ఐ టి డి పి అధ్యక్షులు ఉంగరాల గణేష్, గోకవరం ప్రభుత్వ ఆస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ లు పిట్ట అరుణ్, అల్లాడ అరుణ కుమారి, దళిత నాయకుడు పల్లా నరేష్ వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# ఆదివాసి హక్కులు కాపాడండి

* కూనవరంలో అఖిలపక్షం నిరసన






**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 9.**ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కూనవరంలో ఆదివాసి అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ,బహిరంగ సభ నిర్వహించారు.బ్రిడ్జి సెంటర్ నుంచి ఉదయ భాస్కర్ థియేటర్ వరకు సాగిన ర్యాలీలో ఆదివాసి సంఘాల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసుల హక్కులను కాపాడాల్సిన బాధ్యతప్రభుత్వానిదే అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు,చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.రద్దైన జీవో 3 పునరుద్ధరణకు ప్రభుత్వం వెంటనే ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాలి. లేదా ప్రత్యామ్నాయ చట్టబద్ధ ఉత్తర్వులు తేవాలి.ఆదివాసుల భూములు అన్యాక్రాంతం కాకుండా 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి.గ్రామసభల అనుమతి లేకుండా ఏజెన్సీ ప్రాంతాల్లో గనుల తవ్వకాలు,హైడ్రో ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వవద్దు. ఆదివాసుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని నాయకులు హెచ్చరించారు.ఆదివాసులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ,జడ్పీటీసీ గుజ్జా విజయ,బాబు బొర్రయ్య,లాయర్ రవితేజ,పులి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

* వ్యసన ముక్త భారత్ లో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 9:**వ్యసన ముక్త భారత్ కు ప్రజలు సహరించాలని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. వికసిత భారత్ కోసం ప్రతిజ్ఞలలో భాగంగా రూరల్ మండలం, పిడింగొయ్యి పంచాయితీ, కవల గొయ్యి లో భారత ప్రభుత్వం, ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంయుక్తంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 10 కోట్ల వ్య సనముక్తి ప్రతిజ్ఞలలో కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే గోరంట్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ఈ రోజుల్లో యువతరం చెడు సాంగత్యంగా వ్యసనాలకు వశం అవుతు అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ నషాముక్తి బ్రహ్మకుమారి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. పిల్లల భవిష్యత్తుపై తల్లితండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. సుమారు వందమంది బ్రహ్మకుమారి శివాని నషాముక్తి ప్రతిజ్ఞ చేయించారు. బ్రహ్మకుమారిస్ చేస్తున్న ఈ కార్యక్రమం అభినందనీ యమన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మట్టా శ్రీను, ముప్పిడి రాంబాబు, మరికుర్తి వెంకటేశులు, కే.సత్తిబాబు, గోవిందు, అంకం అయ్యన్న, బికె దేవి, శ్రీనివాస్, ప్రసన్న లక్ష్మి, సత్యం, గోపి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీ ఐక్యతతోనే హక్కుల పరిరక్షణ

* గంగవరంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు
* ఆదివాసీ చట్టాలు, రిజర్వేషన్లు, జీవో--3 రక్షణపై నేతల ప్రసంగాలు



**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 9:**ఆదివాసీల హక్కులు, చట్టపరమైన రక్షణలు, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలంటే ఆదివాసీ సమాజం ఐక్యంగా ఉండాలని గంగవరం ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గంగవరంలో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా నాలుగు తెగలకు చెందిన ఆదివాసీ నాయకుల సమక్షంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో పలువురు నాయకులు ఆదివాసీల హక్కులు, చట్టాలు, రిజర్వేషన్లు, జీవో--3 పరిరక్షణ తదితర అంశాలపై మాట్లాడారు.ఆదివాసీ హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించిన ఉపాధ్యాయుడు తీగల బుజ్జయ్య మాట్లాడుతూ ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు.మాజీ ఎంపీపీ తీగల ప్రభ మాట్లాడుతూ ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల పరిరక్షణతో పాటు జీవో--3 రక్షణకు నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల హక్కులకు భంగం కలగకుండా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

మాజీ సర్పంచ్ కుంజం వెంకటేశ్వర్లు దొర మాట్లాడుతూ ఆదివాసీ సమాజంలో విభేదాలకు రాజకీయ నాయకత్వం, కొన్ని ఆదివాసీ సంఘాల నాయకత్వమే ప్రధాన కారణమవుతున్నాయని వ్యాఖ్యానించారు. ఆదివాసీల మధ్య ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలను తిప్పికొట్టి సమాజ ప్రయోజనాల కోసం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.గిరిజన వర్ధిక స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ కె. చిన్నారావు దొర, విశ్రాంత ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ తదితరులు ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, హక్కుల పరిరక్షణపై మాట్లాడారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోటం చిన్నారావు దొర, కోసు బుల్లియమ్మ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కే. రాంబాబు దొర, ఆదివాసీ నాయకులు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

* ఎమ్మెల్యే శిరీషాదేవిని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు
* గృహాలు, కమ్యూనిటీ భవనాలు, యువతకు ఉద్యోగాల కల్పనకు కృషి చేయాలని వినతి



**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 9:**రంపచోడవరం నియోజకవర్గంలోని మాదిగల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవిని కోరారు.గంగవరం మండలం జగ్గంపాలెంలో పర్యటించిన ఎమ్మెల్యే శిరీషాదేవిని ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నిడమర్తి చిన్నబాబు ఆధ్వర్యంలో పోలవరం జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని మాదిగ కుటుంబాలకు గృహాలు కల్పించడంతో పాటు మాదిగలు నివసించే గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని కోరారు. చదువుకున్న మాదిగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో అసెంబ్లీలో ప్రస్తావించిన దళితుల సమస్యలను మరోసారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఏజెన్సీ ప్రాంతంలోని మాదిగల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఎమ్మెల్యే శిరీషాదేవి మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి మద్దతు ప్రకటించి కూటమి విజయానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి సహకరించిన నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని మాదిగల సమస్యలను తన దృష్టికి నేరుగా తీసుకురావచ్చని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఎంజేఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు, ఎమ్మార్పీఎస్ గంగవరం మండల మాజీ అధ్యక్షుడు మునగాడ ప్రసాద్, సోమరాజు, సన్నీ, రమణ, కృష్ణ, చిన్ని, ప్రసాద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యురాలు ప్రియాంక కేసు దర్యాప్తు నుంచి డిఎస్పి ని తొలగించాలి



ఆర్టీసీ అధ్యక్షుడు మేడా డిమాండ్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 9:**వైద్య విద్యార్థిని పై అమానుషంగా కారుతో దాడి చేసి పరారైన నిందితులను కఠినంగా శిక్షించాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కోరారు. ఎఫ్ఐఆర్ లో మోటారు వాహనాల చట్టం సెక్షన్లను విస్మరించడం వెనుక ఆంతర్యమేమిటని, బి ఎన్ ఎస్ 307, 308 సెక్షన్ లను నమోదు చేయక పోవటం వెనుక డి ఎస్ పి అధికార ఒత్తిడి వుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నా యన్నారు. జీఎస్ఎల్ మెడికల్ కాలేజీకి చెందిన ఇద్దరు పీజీ వైద్య విద్యార్థులను కారుతో బలంగా, నిర్లక్ష్యంగా ఢీకొట్టి కనీసం మానవత్వం లేకుండా రోడ్డుపై వదిలేసి పారిపోయిన ఘటనను రహస్యంగా దాచి పెట్టాల్సిన అవసరం పోలీసులకు ఎందుకొచ్చిందన్నారు. బాధితులకు న్యాయం చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిం చడం, ఎఫ్ఐఆర్ లో కీలక సెక్షన్లను విస్మరించడంపై మేడా శ్రీనివాస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

వెనుక నుండి అత్యంత వేగంగా కిరాతకంగా దూసుకొచ్చిన టాటా నెక్సాన్ కారు (ఏపీ 40 జె ఎఫ్ 6299) హారన్ కొట్టకుండా వీరిని బలంగా ఢీకొట్టిందన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సెక్యూరిటీ సిబ్బంది కారును ఆపి డ్రైవర్‌ను గుర్తించినప్పటికీ గాయపడిన వారికి ఎలాంటి వైద్య సహాయం అందించకుండా, పోలీసులకు సమాచారం ఇవ్వకుండా నిందితులు అక్కడి నుండి పరారయ్యారని ఇది చట్టప్రకారం తీవ్రమైన నేరమన్నారు. ముద్దాయిలను కాపాడే డి ఎస్ పి యత్నం మానవ హృదయాలను కలచి వేస్తుందన్నారు . ఈ కేసులో డి ఎస్ పి వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. నిందితుడు కారుతో గుద్ది పారిపోయినట్లు బాధితుడు స్పష్టంగా వాంగ్మూలం ఇచ్చినప్పటికీ, పోలీసులు తమ ఎఫ్ఐఆర్‌లో మోటారు వాహనాల చట్టంలోని కీలకమైన సెక్షన్ 184 (ప్రమాదకరమైన రీతిలో వాహనం నడపడం), సెక్షన్ 134, 187 (ప్రమాదం చేసి బాధ్యత లేకుండా పారిపోవడం) లను ఎందుకు చేర్చలేదన్నారు. నిందితుడిని రక్షించడానికి, కేసు తీవ్రతను తగ్గించి అతనికి సులభంగా బెయిల్ వచ్చేలా చేయడానికే డి ఎస్ పి ఈ తప్పులు చేశారని అర్పిసి అధినేత మేడా శ్రీనివాస్ సందేహం వ్యక్త పరిచారు. డా. ప్రియాంక కేసును ప్రభుత్వం ప్రత్యేక కేసుగా పరిగణించి ఏపి సి ఐ డి వారికి కేసును బదలయించాలని , ప్రస్తుత డి ఎస్ పి ప్రమేయాన్ని ఈ కేసు నుండి తొలగించాలని మేడా శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.


## మొక్కల పెంపకం తోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యం



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ,ఆగస్టు 9:** మొక్కలను సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీఎల్ఎస్సీ కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, రంపచోడవరం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మురళి గంగాధర్ పేర్కొన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రంపచోడవరం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి, మురళి గంగాధర్ మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో రంపచోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల సత్యనారాయణ, కార్యదర్శి శివరంజని, సీనియర్ న్యాయవాదులు ఎం.వి.ఆర్. ప్రకాష్, కోల సత్యప్రసాద్, వై. శ్రీనివాస్, భగవాన్, గౌరీశంకర్, లక్ష్మీనారాయణ, మహిళా న్యాయవాది చక్రిక, కోర్టు సూపరింటెండెంట్ నాగభూషణం, కోర్టు సిబ్బంది పైడిరాజు, భార్గవి, ఝాన్సీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# నగరంలో క్షీణిస్తున్న శాంతి భద్రతలు

* స్వైర విహారం చేస్తున్న బ్లేడ్, గంజాయి బ్యాచ్ లు
* ఉపన్యాసాలతో ప్రజాప్రతి నిధులు- ఉదాశీనంగా పోలీసులు
* భయాందోళనలో నగర ప్రజలు, మహిళలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 9:** నగరంలో గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు గొప్పగా చెప్తున్న మీ (ప్రజలు) భద్రత మా ( ప్రభుత్వం) బాధ్యత మాటలు ప్రచార పటోటా పానికే తప్పా క్షేత్ర స్థాయిలో నేర నియంత్రణకు అవసరమైన కార్యాచరణ అమలు కావడం లేదని నగర ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాల నుంచి తీవ్ర విమర్శలు ఎదురవు తున్నాయి. నగరంలో శాంతిభద్రతలు క్షీణించా యనేందుకు వారం, పది రోజుల్లోనే బ్లేడు, గంజాయి బ్యాచిలు, రౌడీ షీటర్లు స్వైర విహారం చేస్తూ దారుణంగా మూడు హత్యలు చేయడం నగర ప్రజానీకాన్ని భయ భ్రాంతులకు గురిచేసింది. తూర్పుగోదావరి జిల్లా నగరంలో ప్రధాన పోలీసు కార్యాలయం ఉన్నప్పటికీ , పోలీస్ అధికారులు , సిబ్బంది విస్తృతంగా పెరిగినప్పటికీ నగరంలో నేరాలు, ఘోరాలు గణనీయంగా తగ్గాల్సి ఉండగా, తిరోగమన స్థాయిలో పెరుగుతుండడం ప్రజానికానికి ఆందోళన కలిగిస్తున్నది. “మంది ఎక్కువైతే మజ్జిగ పలుచన” అన్న సామెత చందన నగరంలో పోలీసుల సంఖ్య లో పెరిగినా విధి నిర్వహణలో పోలీసుల నిర్లక్ష్యం, నిఘా వైఫల్యమే నేర తీవ్రత పెరగడానికి కారణమని విమర్శలు తలెత్తుతున్నాయి. ప్రతి ఆదివారం ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లు, బ్లేడ్ బ్యాచ్లు, గంజాయి బ్యాచిలకు కౌన్సిలింగ్ ప్రక్రియను పోలీస్ అధికారులు మొక్కుబడిగా చేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నా యని తెలుస్తోంది. వాస్తవంగా ఆయా పోలీస్ స్టేషనల పరిధిలో క్షేత్రస్థాయిలో ఆసాంఘిక శక్తుల కార్యకలాపాలపై దృష్టి పెట్టాల్సిన నిఘా వైఫల్యం వల్లనే దారుణ హత్యలు చోటుచేసు కున్నాయని విమర్శలు వస్తున్నాయి. నగరంలో మద్యం షాపులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, వాటినే బెల్ట్ షాపులు గా మార్చుకొని మద్యాన్ని వేళాపాల లేకుండా బహిరంగగానే విక్రయిస్తూ యువతను, అసాంఘిక శక్తులను నేర ప్రవృత్తికి దారి తీసేవిధంగా దోహద పడుతున్నాయని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. గత నెలలో టూ టౌన్ పరిధిలో ఇన్నీస్ పేటలో రౌడీ షీటర్ ను మద్యం మత్తులో అతని స్నేహితులు దారుణ హత్య చేశారు. హతుని భార్య 8 నెలల గర్భవతి అతని కుటుంబం రోడ్డున పడింది. ఈనెల 5వ తేదీన ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోరక్షణ పేటలో ఒక యువకుడిని అతను స్నేహితులు మద్యం మత్తులోనే హత్య చేశారు. నెల రోజుల వయసుగల పసిపిల్లాడుతో భార్య అనాధగా మిగిలింది. పై రెండు సంఘటనలోనూ పాత పగలు ప్రధాన పాత్ర పోషించగా, ఎలాంటి పగ, ప్రతీకారాలు లేకుండానే ముక్కు మొహం తెలియని అమాయకులను, భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో వైద్య సేవలు అందించాల్సిన భావి వైదరాలిని మద్యం మత్తులో ఇద్దరు యువ కులు కారుతో రెండుసార్లు ఢీ కొట్టడమే కాకుండా కింద పడిపోయిన ఆ యువతి తల మీద నుంచి కారును పోనించేంత కర్కసత్వశీతో కూడిన హత్య ఆలస్యంగా వెలుగులోకి రావడం నగర ప్రజలను ముఖ్యంగా యువత, మహిళాలోకాన్ని ఆందోళనకు గురిచేసింది. ప్రతిపక్ష రాజకీయ పక్షాలు ఆందోళనకు దిగడంతో ఘటన బయటపడకుండా మూడు రోజులపాటు నిందితులకు కొమ్ముగాసిన పోలీసులు గత్యంతరం లేక మొక్కుబడిగా కేసు నమోదుచేసి నిందితులను గుట్టుగా అరెస్టుచేసి రిమాండ్ కి పంపించడం జరిగింది. ఈ కేసు హిట్ అండ్ రన్ గా నామమాత్ర సెక్షన్లతో బెయిల్ బుల్ కేసుగా పోలీసులు నమోదు చేయడం వెనక అధికారపక్ష నాయకుల ఒత్తిడి ఉందని ఆరోపణలు వస్తున్నాయి. పోలీసుల నిర్లక్ష్యంపై నగర ప్రజల్లో విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. నగరంలో సుమారు 800 మంది రౌడీషీటర్లలో కొంతమంది మాత్రమే క్రియాశీలకంగా ఉన్నారని అయితే బ్లేడ్, గంజాయి బ్యాచులు దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నాయని తెలుస్తుంది. వీరిలో చాలామందికి రాజకీయ పక్షాలతో, నాయకులతో ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు ఉండడం వల్ల వీరి ఆగడాలపై చర్యలు తీసుసుకోవడానికి రాజకీయ జోక్యం పోలీసులకు ప్రధాన అడ్డంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారంలో ఏ పార్టీ ఉన్న పోలీసులు సైతం ఆ పార్టీ నాయకులకు ప్రజాప్రతినిధులకే వత్తాసు పలుకుతూ అసాంఘిక శక్తుల పట్ల ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. నగరంలో గోదావరి నది, జాతీయ రహదారి, అటవీ ప్రాంతం అనుకోని ఉండడంతో గంజాయి అక్రమ రవాణాకు, విక్రయాలకు కేంద్ర బిందువుగా మారిందనేది పోలీసులు పేర్కొంటు న్నారు. గంజాయి స్థావరాలు, ముఠాలు పోలీసులకు పూర్తి సమాచారం తెలిసి న్నప్పటికీ ముఠాలిచ్చే ముడుపులకు ఆశపడి సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంలో పోలీసులు ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. నగరంలో కొంతమంది రౌడీ షీటర్లపై పిడి చట్టం ప్రయోగించి జైలుకు పంపించినప్పటికీ నగరంలో నేరాలు తగ్గడం లేదని ఇటీవల జరిగిన రెండు దారుణ హత్యలను బట్టి తెలుస్తుంది. అంతేకాకుండా నగరంలో మైనర్ బైక్ రైడింగ్, రేస్ డ్రైవింగ్, మద్యం మత్తులో డ్రైవింగ్ విచ్చలవిడిగా పెరగడంతో రోడ్డు ప్రమాదాలకు దారితీస్తున్నాయని నగర ప్రజలు, వ్యాపారులు, మహిళలు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా నగర పోలీసులు అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించడానికి నిఘా పెంచడం, రాత్రూళ్ళు బందోబస్తు పెంచడం, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాలు కోరుతున్నాయి.

